నాగుబాముకు చావుమూడింది

—డా॥ ఆర్వియస్. సుందరం



విద్యుల్లత నా విద్యార్థిని. పేరుకు తగ్గట్టే మెరుపు తీగలా గుంటుంది. అంతేకాదు. సన్నగా, తెల్లగా, చల్లని గోదావరిపై నుంచి వీచే పిల్లతెమ్మెరలా వుంటుంది. ఆమె నవ్వితే కడలి తీరంలో అలల పెదవులపై మెరిసే తెల్లని నురగను చూసినట్లుంటుంది.

అందుకే విద్యుల్లత అంటే నా కెంతో ఇష్టం.

అందాన్ని చూచి మాత్రం ఇష్టపడ్డా నంటే తప్పే అవుతుంది. విద్యుల్లత సౌందర్యవతి మాత్రమే కాదు సుగుణాల రాశి. వినయానికి, విధేయతకి, విశాల హృదయానికి విద్యుల్లత మారుపేరు గురువులమీద భక్తికి, చదువుమీద ఆసక్తికి ఆ అమ్మాయిని చెప్పిన తర్వాతే మరెవరినైనా చెప్పాలి.

ఇలాంటి అమ్మాయంటే ఎవరికి మాత్రం ఇష్టం వుండదు!

* * *

విద్యుల్లత ఎం. ఏ. ముగించుకుని వుద్యోగాన్వేషణలో పడి ఆరు నెలలయింది. ఈ విశాల భారతావనిలో అత్యంత సులభంగా సంపాదించ గలిగేది నిరుద్యోగ మొక్కటే కాబట్టి, నా ప్రియ విద్యార్థినికి కూడా దేశం దాన్నే ప్రసాదించింది.

విద్యుల్లత నాతో చాలా చనువుగా వుండేది కాబట్టే 'విద్దీ' అని పిలిచేవాణ్ణి! మా చనువు ఏ మాత్రం అపార్థం చేసుకోదగిందికాదు. విద్ది నా దగ్గర చదివేటప్పుడు ఎం. ఏ. తరగతిలో పదిమంది మాత్రం వుండేవాళ్లు. అందరిలోకి ఆ అమ్మాయే మొదటి స్థానంలో వుండేది. ఒకసారి వరసగా వారం రోజులు విద్ది రాకపోయేసరికి ఆఫీసులో అడ్రసు కనుక్కొని వాళ్ళింటికివెళ్ళాను.

జ్వరంతో పడక పెట్టిన విద్దిని చూసి కడుపు తరుక్కుపోయింది. ఆ రోజు నేను అలా వెతుక్కుంటూ ఇంటికి వెళ్ళటం విద్యుల్లతకు నామీద ఆప్యాయతను పెంచింది. వాళ్ళింట్లో కూడా నన్ను ఎంతో గౌరవంతో చూచేవారు.

ఒకరోజు విద్యుల్లత హడావిడిగా వచ్చి "నాకు వుద్యోగం వచ్చేట్టుంది సార్" అంది.

నాకు సంతోషంతో నిముషంఒక్క వుక్కిరి బిక్కిరి అయినట్లయింది.

"ఆహా ! ఎంత చల్లని మాట చెప్పావ్ విద్దీ" అన్నాను.

"ముందు నేను చెప్పే మాటలు వివరంగా విని మీ సలహా చెప్పండి సార్" అంది విద్యుల్లత.

'ఏమిటో చెప్పు' అన్నట్లుగా గడ్డంకింద చేతులుంచుకొని కూర్చున్నాను.

"ఇక్కడే కలెక్టరాఫీసులో టైపిస్టుగా పనిచేసే రమ వుందిగద సర్, ఏదో మాటల సందర్భంలో వాళ్ళ ఆఫీసులో ఫుడ్ ఇన్స్పెక్టర్ నాగరాజుతో నా విషయం చెప్పిందట ఆయనకు ఎం. ఎల్. ఏ. లు, మంత్రులు కూడా తెలుసట. రేపు వెళ్తే అన్ని వివరాలు కనుక్కుని తప్పక సహాయం చేస్తానన్నారుట."

నా వుత్సాహంమీద నీళ్ళు జల్లినట్లయింది.

"అంతేనా విద్దీ ? నేనింకా ఎక్కడైనా నిజంగానే వుద్యోగం వచ్చేసిందేమో అనుకున్నాను సుమా, ఏమైనా మన ప్రయత్నం మనం చెయ్యాలికదా ?"

అవునన్నట్లు తలూపింది విద్దీ.

విద్యుల్లతకు వుద్యోగం అత్యవసరమని నేనెరగంది కాదు. వాళ్ళది పెద్ద సంసారం, పేదకుటుంబం. పూలమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి అనారోగ్యంతో మంచం పట్టాడు. అన్న ఏదో వూళ్ళో ఫాక్టరీలో పనిచేస్తున్నాడుగాని, ఖర్చులు పోను నూరు రూపాయలు మాత్రం ఇంటికి పంపిస్తాడు. తమ్ముళ్ళు ముగ్గురు, చెల్లెళ్ళు ఇద్దరు చిన్నవాళ్ళు. వీళ్ళందర్నీ పోషించాల్సిన బాధ్యత విద్ది నెత్తిమీద పడింది.

మరుసటి రోజు విద్యుల్లతతోబాటు నేనూ నాగరాజు దగ్గరికి వెళ్ళాను. ఆ రోజు విద్ది స్నేహితురాలు రమ ఆఫీసుకు రాలేదు. మేమే నాగరాజును గురించి వాకబు చేశాం. క్యాంటీనుకు వెళ్ళాడన్నారు.

మేము క్యాంటీను దగ్గరికి వెళ్ళేసరికి వెలుపల ఒకతను సిగరెట్ తాగుతూ ఎవరితోనో మాట్లాడుతున్నాడు. అతన్ని చూడగానే నాకెందుకో నాగరాజు అతనే అనిపించింది.

"నాగరాజంటే..." సందేహం వ్యక్తపరుస్తూ అన్నాను.

"నేనే. ఏంకావాలి ?"

అతను నిలబడ్డ తీరు, అడిగే రీతి, సిగరెట్ పొగ వదుల్తున్న విధానం, ఇవేవీ నచ్చలేదు నాకు. మనిషిని చూడగానే మంచి అభిప్రాయం కలగటం లేదు. నల్లగా, లావుగా, పొడుగ్గా, గుబురు మీసాలతో, వికృతమైన నవ్వుతో కౌటిల్యం మూర్తీభవించినట్లున్నాడు నాగరాజు

"విద్యుల్లతను ఈ దినం రమ్మన్నారట కదా ?" అన్నాను.

"ఆఁ, అవును విద్యుల్లతంటే ఈవిడే నన్నమాట ! మీరెవరు ?"

"నేను వాళ్ళ లెక్చరర్ని "

"అలాగా" నా ముఖం చూచి నాగరాజు అన్న చివరి మాట ఇదే. ఆ తర్వాత అసలతను నావైపు చూస్తే ఒట్టు. విద్దీతో ఇలా అన్నాడతను :

'నీ విషయమంతా రమ చెప్పిందమ్మా. మరో పది రోజుల్లో నిన్ను ఏదో ఒక ఆఫీసులో క్లర్క్‌గా వేయించే బాధ్యత నాది. కార్మికమంత్రి నాకు బెస్ట్ ఫ్రెండ్. అతనికీ నాకూ కూడా ప్రాణస్నేహితుడు ఈ వూళ్ళోనే వున్నాడు. నువ్వుగనక వస్తే ఇప్పుడే నిన్ను అతనికి పరిచయం చేస్తాను."

విద్యుల్లత నావంక చూసింది.

నా అంగీకారం ఆ అమ్మాయి అడగటం నాగరాజుకు ఇష్టం లేదల్లే వుంది.

"నువ్విలా మీనమేషాలు లెక్కపెట్టకూడదమ్మా. ఇలాంటి విషయాల్లో త్వరత్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. నా ఫ్రెండ్ రేపు మళ్ళీ ఢిల్లీ వెళ్ళిపోతాడు. కార్మికమంత్రి రేపే ఫారిన్ నుంచి వస్తున్నాడు. అతన్ని రిసీవ్ చేసుకుందుకు వెళ్తున్నాడు."

నేనుగాని, విద్యుల్లతగాని ఆలోచించేందుకు కూడా టైం ఇవ్వలేదు నాగరాజు. అటువైపు వెళ్తున్న ఆటోను పిలిచాడు నేనింక చేసేదేమీ లేక "సరే వెళ్ళు" అన్నాడు విద్యుల్లతతో.

వాళ్ళు ఆటో ఎక్కారో లేదో నాకు ఆ రోజే పేపర్లో చదివిన వార్త గుర్తొచ్చింది. కార్మికమంత్రి అవినీతి పరుడని అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు దుమ్మెత్తిపోశారు

"ఓరి నాగరాజూ, ఎంత అబద్ధం చెప్పావురా !" అనుకున్నాను

నాకు వెంటనే చెమట పట్టింది

"ఎంత తప్పు పని చేశాను ! అసలు వాడి స్నేహితుడు ఎవరు, ఎక్కడున్నాడు. వాడేం పని చేస్తాడు, కార్మికమంత్రికీ వాడికీ ఏమిటి సంబంధం— ఇవేవీ అడక్కుండానే విద్దీని వాడికి అప్పగించాను. ఛా ఛా, ఎంత తప్పయిపోయింది."

కొంతసేపు అలాగే ఆకాశంవైపు చూస్తూ నిలబడి ఆలోచించాను

"అసలు వాళ్ళెక్కిన ఆటోను మరో ఆటోలో వెంబడించాల్సింది. వాడు విద్దీని ఎక్కడికి తీసుకెళ్తాడో ఏమిటో"— ఈ విధమైన ఆలోచనల్తో ఆ రోజంతా గడిపాను కాని నాగరాజు కలెక్టరాఫీసులో ఆఫీసరని, మళ్ళీ ఆఫీసుకు రాకపోడని జ్ఞాపకం వచ్చి మనస్సు కొంత కుదుట పడింది

మరుసటిరోజు అల్లంత దూరంలో విద్దీని చూడగానే మనస్సు కుదుటపడి నిట్టూర్పు విడిచాను. ఆ అమ్మాయి దగ్గరకు రాగానే ఇక మనస్సు వుండబట్టక అన్నాను

"వాడుత్త దొంగవెధవలాగున్నాడు విద్దీ అసలు కార్మికమంత్రి ఎక్కడికీ వెళ్ళలేదు నిన్నటి వరకు ఇక్కడే వున్నాడు. పేపర్లో వాణ్ణి గురించి బోలెడన్ని వార్తలొస్తున్నాయ్. ఈ వెధవేమో అతను ఫారిన్‌కి వెళ్ళాడని వీడి ఫ్రెండ్ రిసీవ్ చేసుకోటానికి ఢిల్లీ వెళ్తాడని

ఇటీవల నెల్లూరులో సెంట్ జాన్స్ స్కూలు 'పేరెంట్స్‌డే' సందర్భంగా జరిగిన భరత నాట్య ప్రదర్శనలో పాల్గొన్న చిరంజీవులు అపర్ణ, అనిత, శశికళ, ఉమామాధురిలని చిత్రంలో చూడవచ్చు.

కూస్తున్నాడు. ఇదంతా చూస్తే వాడి దగ్గరికి ఇక వెళ్ళటం మంచిది కాదనిపిస్తోంది.''

''అలాంటిదేమీ జరగదులెండి సార్. అతను నిన్న నన్ను భూషణం అనే అతని దగ్గరికి పిలుచుకెళ్ళాడు. ఆ భూషణం ఇప్పుడు పరిపాలిస్తుండే పార్టీకి జిల్లా అధ్యక్షుడట. ఇంకా ఇరవై ఐదు ముప్ఫయ్ ఏళ్ళుంటాయంతే. ఈ నాగరాజు, భూషణం నన్ను ఎల్లుండి కార్మికమంత్రి దగ్గరికి తీసికెళ్తారట. నా చేత ఒక అప్లికేషన్ కూడా రాయించారు. మంత్రి ఏదైనా కాలేజీలో లెక్చరరుగానో, కనీసం ఏదైనా ఆఫీసులో క్లర్కుగానైనా వెంటనే వుద్యోగం వేయిస్తాడుట.''

నాకీ కథ ఏమీ నమ్మదగిందిగా కనిపించ లేదు. ''కార్మిక మంత్రికీ లెక్చరరు పోస్టుకీ ఏమిటి సంబంధం, ఇందులో ఏమైనా గూడుపురాణీ వుందా'' అనిపించింది

''నిన్నొక్కదాన్నే రమ్మన్నారు కదూ ?'' విద్దీ నడిగాను.

''అవును సార్, మీకెలా తెలుసు ?'' ఆశ్చర్యంతో అడిగింది విద్దీ.

''వాడి వాలకం చూస్తుంటేనే తెలుస్తోంది నీవు మాత్రం వాళ్లతో ఎంత మాత్రం వెళ్ళొద్దు తెలిసిందా ?'' దృఢంగా అన్నాను నేను.

''ఒంటరిగా మా నాన్న చచ్చినా పంపించడు మా అన్నో లేక మా పెదనాన్న కొడుకో ఎవరో ఒకరు నాతో వచ్చి తీరుతారు''

''అలాగయితేనే వెళ్ళు విద్దీ. అసలు నువ్వు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి తెలిసిందా'' హెచ్చరించాను.

''ఎల్లుండి వెళ్లేట్లయితే మరుసటిరోజు వచ్చి ఏం జరిగిందీ చెప్తాను సార్'' అనింది విద్యుల్లత.

*　　　*　　　*

విద్దీ వెళ్లినప్పటి నుంచి నా మనసు మనసులో లేదు. భయంకర పిశాచిలా మన

నాగుబాముకు చావు....

దేశాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగం, ఆ మహమ్మారిని ఆసరాగా తీసుకుని అమాయకుల్ని ఆడిస్తున్న కిరాతక గణం. నా హృదయాన్ని అల్లకల్లోలం చేస్తున్న తలపుల్లో మెదలసాగారు.

''విద్దీ ఒకవేళ వాళ్లతో వెళ్లి మోసపోతే'' ఆ ఆలోచనే నా నవనాడుల్నీ కృంగదీసింది

ఉద్యోగం లేకుంటే పూట గడవని స్థితిలో వున్న ఆ అమ్మాయి ఏం చెయ్యాలి అనే ప్రశ్న నన్ను వేధించసాగింది

ఆత్మగౌరవం ప్రాణం కన్న మిన్న అని భావించే విద్దీ తలిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ కూతుర్ని ఒంటరిగా నాగరాజుతో పంపించరు అని మనస్సు సమాధానం చెప్పుకోసాగింది.

కాని, రేపు అనే ప్రశ్న వాళ్లను ఆలోచనా రహితుల్ని చేస్తుందేమోనని మరోవైపు బాధ.

ఆ రోజే విద్యుల్లత మంత్రి దగ్గరికి వెళ్ళాల్సి వుంది.

మెరుపులాగా ఒక ఆలోచన వచ్చింది నాకు భూషణానికి ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు నాకు పరిచయస్థుడే. వెంటనే వెళ్ళి ఫోను చేశాను. ఆయన్నుంచే ఫోనులో వచ్చిన జవాబు విని గుండె ఆగినట్లయింది నాకు.

''వాడొక లోఫరండి. నా తర్వాత అలాంటి వాడు నా స్థానానికి రావటం వల్లనే నేను ఆ పార్టీకి మొన్ననే రాజీనామా చేసాను. వాడు ఆరునెలల క్రితం ఒక వేశ్యా గృహంలో వుండగా పోలీసులకు పట్టుబడితే ఇప్పుడు కార్మికమంత్రిగా వుండే వాడి స్నేహితుడే విడిపించాడు.''

వెంటనే ఆటో కోసం కేకేశాను. విద్యుల్లత ఇంటికి బయలుదేరాను.

ఆటోలో కూర్చున్న పది నిముషాలు నా జీవితంలో మరువలేనివి. ఆ పది నిముషాలు నరకయాతన అనుభవించాను. నా వూహలకు అంతంటూ లేకపోయింది. ''విద్యుల్లత ఈ విషవలయంలో చిక్కుకుపోయిందా ? వుద్యోగం రాకపోతేపోయింది, అసలు ఆ అమ్మాయి ఈ కబంధుల దుష్టహస్తాల నుంచి తప్పించుకుని బయటపడగలదా'' అని నా మనసు ఆక్రోశించింది

''నేనెంతో ఆప్యాయతగా వుంటానుకదా ! అసలు ఆ రోజు నాగరాజు ఆటోలో ఎక్కి రమ్మంటుంటే 'మా మాస్టారు నాతో వస్తేనే నేను మీతో వస్తా'నని ఒక్కమాట అనకూడదూ ? ఆవిడకే నా మీద అభిమానం లేనప్పుడు నేను మాత్రం ఎందుకు ఇలా ఆవేదన చెందాలి ?... అలా కాదు ఏమీ తెలీని ఒక అమాయకురాల్ని మోసగాళ్ళు తమ వలలో బంధిస్తుంటే చూస్తూ వూరుకోవడమూ మంచిది కాదు. ఇంతకీ ఈపాటికే విద్దీ వాళ్ళతో వెళ్ళిపోయుంటే ఏం చెయ్యాలి'' ఈ విధంగా సాగాయి నా ఆలోచనలు.

పరుగు పరుగున విద్యుల్లత ఇంటికి పరుగెత్తి గడప దాటగానే ముందరింట్లోనే ఆ అమ్మాయి కనిపించింది.

''హమ్మయ్యా! నువ్వింట్లోనే వున్నావా?'' వూపిరి పీల్చుకున్నాను

''ఎందుకు సార్ అలా గాభరా పడిపోతున్నారు ?'' అంది విద్యుల్లత.

''నువ్వు ఆ నాగరాజుతో వెళ్ళావేమోనని గాభరా పడిపోయా. ఆ భూషణంగాడిని గురించి వాకబుచేస్తే వాడుత్త వెధవని తేలింది. అందువల్ల పరుగెత్తి వచ్చేశా'' అన్నాను.

విద్యుల్లత గల గల గోదారిలా, చిగిర్చిన వసంతంలా, అమాయకంగా, అందంగా నవ్వింది. ''విషయం చెప్పకుండా నవ్వుత వేమిటి'' కొంచం చిరాగ్గా అన్నాను.

అంతలో వాళ్ళ నాన్నగారు రొప్పుతూ, రొజుతూ, దగ్గుతూ సమమతమవుతూ వచ్చారు.

''చెప్పండి నాన్నా. మీరే చెప్పండి జరిగిందేదో'' అని లోపలికి వెళ్ళింది విద్దీ.

ముక్కుతూ మూలుగుతూ చెప్పారాయన :

''ఆ నాగరాజు ఏదో ఆఫీసరంటే మంచి వాడేమోననుకున్నానండీ. వాడు, ఆ భూషణమూ పనికిమాలిన వెధవలు.

ఈ రోజు పొద్దున వచ్చి విద్దీని రమ్మన్నారు. అన్ని విషయాలు కాఫీ తాగుతూ మాట్లాడుదాం రమ్మని హోటలుకు పిల్చుకెళ్ళారట.

'కార్మిక మంత్రి దగ్గరికి పిల్చుకెళ్తాము. అయితే నువ్వు చొరవ చూపించాలి' అన్నారుట. ఎంత ధైర్యమండీ ఆ రాస్కెల్సుకు ?

మా అమ్మాయి 'చొరవంటే' అంటే 'నీకు మేం చెప్పాలా. తెలీదా ? వుద్యోగం రమ్మంటే వూరకే వస్తుందా' అన్నారుట.

కాఫీకూడా తాగకుండా గుడ్‌బై చెప్పేసి వచ్చింది విద్దీ. మేం పేదవాళ్ళంకదాని మా జీవితాలతో ఆడుకుంటున్నారు చూడండి.''



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఆర్. ఎస్. — చీరాల

ఇప్పుడు నా వయస్సు 16 సంవత్సరములు. నేను 14, 15 సంవత్సరముల వయస్సులో పాటలు బాగా పాడేవాడిని. అప్పుడు నా గొంతు చాలా శ్రావ్యముగా వుండేది, ఇప్పుడు పాటలు పాడదామంటే ఆ శ్రావ్యము రావట్లేదు. ఎందువలన ?

★ ఓకల్‌కార్డ్సులో మార్పు రావటంవల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుంది. మీరు ఇ ఎన్ టి. వైద్యులను కలిసి సంప్రదించండి.

ఎమ్. ఎస్. ఆర్. — హైదరాబాద్

మా అమ్మగారికి ఒకమారు జ్వరం వచ్చినపుడు డాక్టర్ 'నోవాల్జిన్' ఇంజక్షన్ ఇచ్చారు. దానివలన ముఖమంతా మచ్చలేర్పడి, శరీరంపైన అంతా దద్దుర్లు వచ్చినవి. ఆ తరువాత కొన్ని రోజులకి లింఫ్‌గ్లాండ్ టి. బి వచ్చినది. ఈసారి ఇంజక్షన్ ఇచ్చినపుడు మరలా దద్దుర్లు ఏర్పడినవి మేమెంతో ఆందోళన చెందుతున్నాము. ఈ సమస్యకు పరిష్కారం తెలుపవలసిందిగా కోరుతున్నాము.

★ నోవాల్జిన్ (అనాల్జిన్) అనే మందు కొంతమందికి పడటంలేదని ఎందరో వైద్యులు తెలియజేస్తున్నారు.

ప్రతి మందుకీ ఒకే రోగిలో అలర్జీ రాదు ఒకవేళ స్ట్రెప్టోమైసిన్‌కి అలర్జీ ఉంటే ఐ. ఎన్. హెచ్, ఎ. ఎ. ఎస్. గాని తయసెటబోన్ గాని వాడవలసి ఉంటుంది. మీ అమ్మగారి సమస్యను వైద్యులు ప్రత్యక్షంగా పరిశీలించి చికిత్సా విధానం తీర్మానించవలసి ఉంటుంది.

సి. పి. పి. — ఏలూరు

నా వయస్సు 22 సంవత్సరములు. ఇంకా వివాహము కాలేదు. నేను 14వ సంవత్సరములో పుష్పవతి నయ్యాను. రెండవమారు 1½ నెలకు బహిస్టు అయ్యాను. ఆ తరువాత 3 నెలలకి అయ్యాను అప్పటినుండి 4, 5 నెలల కొకసారి అవుతున్నాను. ఒకసారి 7 నెలల వరకు అవకపోతే లేడి డాక్టర్‌కి చూపించారు ఇంజక్షన్ ద్వారా ఒకమారు అయినా ఆ తరువాత మామూలే. నేను కొంచెం లావుగా వుంటాను నా బరువు 60 కె. జిలు నాకు థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పనిచెయ్యటంలేదని చెప్పారు

★ థైరాయిడ్ గ్రంధి సరిగా పనిచేయక మిక్సెడీమా అనే రోగం వచ్చినవారికి ఇలా జరిగే అవకాశం ఉండటం వాస్తవమే ! థైరాయిడ్ మాత్రలను వైద్యుల సలహామేరకు వాడుతూ రావలసి ఉంటుంది.

ఎల్. వి. యు. — భువనేశ్వర్

మా ఆడపడుచు కూతురికి 3వ మాసం వచ్చినది. రెండు నెలల వరకూ మలవిసర్జన బాగానే జరిగేది. కాని ఈ మధ్య సరిగ్గా అవట్లేదు. ఎనీమా చేస్తేనే 3 రోజులకొక మారు మలవిసర్జన జరుగుతున్నది. దీనికి ఏమి చెయ్యాలి ?

★ చంటిపిల్లలకి ఇచ్చేపాలలో పాలు–నీరు నిష్పత్తిని గమనించటం చాలా అవసరం. సరి అయిన ప్రమాణంలో నీరు వాడబడనప్పుడు మలబద్ధకం వచ్చే అవకాశం ఉంటుంది. పాలు క్రమబద్ధంగా ఇస్తూ ఉన్నా మధ్య మధ్యలో గ్లూకోసు నీళ్ళు పట్టటం మంచిది. వేసవి కాలంలో ఇంకా ఎక్కువగా ఈ నీరు పట్టవలసి ఉంటుంది ఎనీమా, మందులు మొదలయినవి అత్యవసర పరిస్థితులలో మాత్రమే వాడవలసి ఉంటుంది.

ఆర్. ఎస్. — కోడుమూరు

నాకు ముందు పన్ను ఒకటి సగానికి విరిగి నల్లగా మారినది. చాలా వికారముగా వున్నది అది తీసేసి వేరే పన్ను పెట్టించుకుందామనుకుంటున్నాను. అలా పెట్టించుకుంటే దుర్వాసన అని చెబుతున్నారు. నిజమేనా ?

★ కృత్రిమ దంతాల వల్ల నోటి దుర్వాసన వస్తుందనుకోవటం తప్పు. కృత్రిమ దంతాలకీ దుర్వాసనకీ ఏ సంబంధమూలేదు.

పి. ఎమ్. ఆర్. — చిలకలూరిపేట

నా వయస్సు 15 సంవత్సరములు. నాకు కొద్ది వారాలనుండి కళ్ళు మసగ్గా వున్నాయి. అంతకుముందు రెండువారాలనుండి కళ్ళు ఎర్రగా వుండేవి. దీనికి మందును ఏమివాడాలి ?

★ నేత్రవైద్యులు పరీక్షించి మీ కళ్ళలోని రోగాన్ని నిర్ణయించవలసి ఉంటుంది. బహుశా కళ్ళజోడు అవసరం అవుతుందేమో ! ★

ఎలాగైతేనేం విద్యుల్లత ఉద్యోగపర్వం ఈ విధంగా ముగిసింది. తర్వాత నా రచనల్లో సహాయం చెయ్యటానికి విద్దీని రమ్మని నేనే కొంత సహాయం చెయ్యసాగాను.

విద్దీ తన స్నేహితురాలు రమను అడిగిందట ''ఏమిటే మీ ఆఫీసులో నాగరాజు ఇలాంటివాడనుకోలేదు. అదేమిటి అవాకులు చెవాకులు పేలుతాడు ?'' అని.

''అదంతా నాకు తెలీదుగాని ఒకరోజు నాతో అతనన్నాడే– 'మీ ఫ్రెండ్‌కు సహాయం చేద్దామనుకున్నాముగాని ఆవిడకు ధైర్యం లేదు' అని నేను ఆ విషయం పెద్దగా ఒత్తిడి చెయ్యలేదు'' అంది రమ. ఇవన్నీ నేను, విద్దీ మర్చిపోయి చాలా కాలమయింది.

అసలు కథ ఆ తర్వాత జరిగింది.

* * *

ఒకరోజు పేపర్లో 'అభాగ్యురాలి దీనగాథ' అని బాక్స్ కట్టి ప్రచురించారు అందులో కార్మికమంత్రి ఒక స్త్రీని బలాత్కరించాడని, ప్రజల్ని సంరక్షించాల్సిన నాయకులే ప్రజాభక్షకులైతే ఇక దిక్కెవరని ప్రశ్నిస్తూ ఎవరో విలేఖరి రాసిన ఉదంతం వుంది.

ఇది చదవగానే విద్దీ విషయంలో జరిగిందంతా ఒక్కసారి జ్ఞప్తికి వచ్చి ఒళ్ళంతా చెమట పట్టింది.

రాజకీయ నాయకులంటేనే అసహ్యంవేసింది.

ఇంతకంటె గమ్మత్తయిన విషయం ఏమిటంటే పేపర్లో పై వుదంతం ప్రచురింపబడిన మరుసటిరోజే నాగరాజు హత్య చెయ్యబడ్డట్టుగా కూడా పేపర్లో వచ్చింది

పోలీసులకుగాని, మరెవ్వరికిగాని అంతు బట్టని రహస్యం ఏమిటంటే నాగరాజు భార్యే ఎందుకు ఈ హత్య చేసిందా అని.

ఆడబడుచుల మాన సంరక్షణ కోసం ఇంతకంటె మార్గం లేదన్న సంగతి తెలుసుకుని ఈ నిర్ణం తీసుకున్న ఆ మహా ఇల్లాలికి చెయ్యెత్తి నమస్కరించింది ఇద్దరంటే ఇద్దరే–

నేనూ,

విద్యుల్లతా. ★